## ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి, రెరా చైర్మన్ సత్యనారాయణ

కామారెడ్డి, జనవరి 6 : కామారెడ్డిలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి, కామారెడ్డి మొదటి కలెక్టర్, రెరా చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు మానసిక స్థిరత్వాన్ని కోల్పోవద్దని సూచించారు. మానవ జీవితంలో విద్యార్థి దశ కీలకమైందని అన్నారు. అనంతరం రాశి వనాన్ని సందర్శించి తాను 2017లో నాటిన మొక్కకు నీళ్లు పోశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, శంకరయ్య, అధ్యాపకులు శ్రీనివాసరావు, లక్ష్మణాచారి, రాములు, రాజ్‌గంభీర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

కామారెడ్డి, జనవరి 6 : కామారెడ్డి కోర్టు సముదాయ భవనంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆదేశాల మేరకు ప్రతి నెలా మొదటి శనివారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కోర్టు సముదాయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశోక్‌శివరాం నాయక్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్‌గోపాల్‌గౌడ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నిమ్మదామోదర్ రెడ్డి, నంద రమేశ్, శేషు, కామారెడ్డి డీఎస్పీ ప్రకాశ్, కామారెడ్డి రూరల్ సీఐ శ్రీనివాస్, భిక్కనూరు సీఐ తిరుపయ్య, కామారెడ్డి సబ్‌డివిజన్ ఎస్సైలు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీరాంహన్మాండ్లు, విఠల్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## మేనూర్ పశువైద్యాధికారిగా విజయ్‌కుమార్

మద్నూర్, జనవరి 6: మండలంలోని మేనూర్ పశువైద్యాధికారిగా డాక్టర్ విజయ్‌కుమార్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికలకు ముందు ఆయనను బీర్కూర్ మండలంలోని రైతునగర్ గ్రామానికి ఉన్నతాధికారులు డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. ప్రస్తుతం డిప్యుటేషన్‌ను రద్దు చేశారు. దీంతో ఆయన మేనూర్ పశువైద్యశాలలో బాధ్యతలు స్వీకరించారు. సర్పంచ్ విఠల్ గురుజీ, గ్రామస్తులు ఆయనను కలిసి సన్మానించారు.

# కబడ్డీ పోటీలకు సర్వంసిద్ధం



జాతీయస్థాయి పోటీలకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

- పోటీలను ప్రారంభించనున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి
- నేటి నుంచి 11వ తేదీ వరకు పోటీల నిర్వహణ



గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లు

కామారెడ్డి, జనవరి 6 : కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 67వ జాతీయ స్కూల్ గేమ్స్ టోర్నమెంట్ అండర్ 17 కబడ్డీ పోటీలకు కామారెడ్డి జిల్లా కేంద్రం సిద్ధమైంది. ఈ నెల 7(ఆదివారం) నుంచి 11వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో దేశంలోని 28 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొననున్నారు. ఇందుకోసం ఇప్పటికే జిల్లా కేంద్రంలో 15 రోజుల నుంచి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పోటీలను విజయవంతం చేయాలని అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా జాతీయస్థాయి పోటీలను నిర్వహించనున్నది. మొదటి సారిగా కామారెడ్డి జిల్లా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆతిథ్యం ఇస్తూ ప్రాతినిధ్యం వహిస్తున్నది.

**కబడ్డీ పోటీలకు సర్వంసిద్ధం..**

కామారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నాలుగు కబడ్డీ కోర్టులను ఏర్పాటు చేశారు. ఈ పోటీల నిర్వహణలో 67 మంది రిఫరీలు, 70 మంది టెక్నిషియన్లు, 100 మందికి పైగా ఆర్గనైజర్లు పోటీలను నిర్వహించనున్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి 28 జట్లకు సంబంధించి మొత్తం 450 మంది క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొననున్నారు. క్రీడాకారులకు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయంలో వసతి కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ పోటీలను ఆదివారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించనున్నారు.

**మొదటి సారిగా జాతీయస్థాయి పోటీలు**

ఉమ్మడి జిల్లాలో మొట్టమొదటి సారిగా కామారెడ్డిలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నాం. ఈ పోటీల్లో దేశంలోని 28 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొననున్నారు. కబడ్డీ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఎవరికీ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశాం.

**- రాజు, డీఈవో**



## పాలిథిన్ వస్తువులను వాడొద్దు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి, జనవరి 6 : ప్రతి ఒక్కరూ పాలిథిన్ కవర్లను వాడొద్దని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం లైఫ్ స్టైల్ ఫర్ ఇన్వోవెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్లాస్టిక్ రహిత సమాజంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువకులు, అధికారులు కృషి చేయాలని కోరారు. అనంతరం బట్ట సంచులను ఆవిష్కరించారు. సమావేశంలో డీఈవో రాజు, డీఎస్‌వో రాంరెడ్డి, ఎన్జీసీ ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్, రాష్ట్ర కోఆర్డినేటర్ శివకుమార్, రిసోర్స్ పర్సన్లు ప్రవీణ్‌కుమార్, శ్రీధర్, ఎన్జీసీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 9న మెగా జాబ్‌మేళా

కామారెడ్డి, జనవరి 6 : జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడలో ఈ నెల 9వ తేదీ మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్ నోడల్ అధికారి షేక్ సలాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఎల్ టెక్‌బీ ప్రోగ్రాం కోసం ఈ సంవత్సరం ఇంటర్ పూర్తి చేసుకున్న ఎంపీసీ, ఎంఈసీ మొదటి సంవత్సరంలో 75 శాతం, మ్యాథ్స్‌లో 60 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 9న కామారెడ్డిలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, బాన్సువాడలోని ప్రభుత్వ జూనియర్ కలాశాలలో నిర్వహించే జాబ్ మేళాకు ఆండ్రాయిడ్ మొబైల్‌తో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8074065803, 9493553821 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

బాన్సువాడ/పిట్లం/బీబీపేట్, జనవరి 6 : బాన్సువాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ జెట్టి, నాగరాజు, విఠల్‌యాదవ్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, హమీద్, దుర్గాప్రసాద్, వేణుగోపాల్, గంగాధర్, నాయకులు ప్రతాప్‌సింగ్, రఘు, బస్వారాజ్, చందు, కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను పిట్లం మండలంలోని కుర్తి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జుక్క ల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు నార్య, గణేశ్‌రావు, సంతోష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నారాయణ, మాణిక్యరావు, పరమేశ్వర్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు. బీబీపేటలో బస్టాండ్ ప్రాంతంలో ప్రముఖ శాస్త్రవేత్త సమాజ సేవకుడు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## చుక్కాపూర్‌లో హోమం

మాచారెడ్డి, డిసెంబర్ 6 : మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో ఉన్న శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా సుదర్శన నరసింహ హవన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ‘తొలిమెట్టు’పై ఉపాధ్యాయులకు శిక్షణ



పీఆర్ కమిషనర్ హనుమంత్‌రావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మనోహర్‌రెడ్డి

ఎల్లారెడ్డి, జనవరి 6: మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశంలో తొలిమెట్టుపై శనివారం శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డి, వెల్లుట్ల జిల్లా పరిషత్ బాలుర పాఠశాలల ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పర్యవేక్షకులు కిషన్, వెంకటేశ్వర్లు, నర్సయ్య, అర్చన పరిశీలించారు. ఉపాధ్యాయులకు విద్యా బోధనపై పలు సూచనలు చేశారు.

## ముగిసిన యోగా శిక్షణా శిబిరం

రామారెడ్డి, జనవరి 6: మండలంలోని ఉప్పల్‌వాయి ఉన్నత పాఠశాలలో నెల రోజుల పాటు నిర్వహించిన ఉచిత యోగా శిక్షణా శిబిరం శనివారం ముగిసింది. కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యోగా గురువు బండి రాములు పాఠశాల విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చారు. ముగింపు కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు పాలబోయిన సత్యం హాజరై విద్యార్థులకు యోగాసనాల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి రాజనర్సింహారెడ్డి, కోశాధికారి తోరణాల సుధాకర్, సభ్యుడు గంగారెడ్డి, హెచ్‌ఎం ఆనంద్‌రావు, ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



ఈశ్వర్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఎల్లారెడ్డి, జనవరి 6: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదువుకుంటున్న విద్యార్థి ఈశ్వర్ జాతీయ స్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ శనివారం తెలిపారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఈశ్వర్ కామారెడ్డిలో నిర్వహించిన పోటీలో ఆరు కిలోమీటర్లను 19 నిమిషాల్లో చేరుకున్నాడని తెలిపారు. దీంతో ఈనెల 12 నుంచి బీహర్ రాష్ట్రంలో జరుగనున్న పరుగు పందెం పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు ఈశ్వర్‌తోపాటు పీడీ కృష్ణప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.


**నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్**

**WANTED TEACHERS**

★Wanted Teacher's to teach Abacus English, Maths, Physics, Social & Lady Accountant Nursery to X -Std E/M Only Contact : 83095 82476.


NT-324502

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.

NT-319407-All

**OWN BUSINESS OFFER**



★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.

NT-2580-All

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను అనగా MUTHYALA VIJAYA W/o. MUTHYALA GANGADHAR R/o.H.No.1-1-19 వినాయక్‌నగర్, నిజామాబాద్ నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.R5922040 గలది. తేది: 03-01-2024 మా ఇంటి నుండి బస్‌స్టాండ్ వైపు బైక్ పై వెళ్తుండగా పోయినది. ఎవరికైన దొరికినచో సంప్రదించ గలరు సెల్: 9441525108

**పాస్‌పోర్ట్ పోయినది**

నేను అనగా MUTHYALA GANGADHAR S/o. MUTHYALA GANGARAM R/o.H.No.1-1-19 వినాయక్‌నగర్, నిజామాబాద్ నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.R595725 గలది. తేది: 03-01-2024 మా ఇంటి నుండి బస్‌స్టాండ్ వైపు బైక్ పై వెళ్తుండగా పోయినది. ఎవరికైన దొరికినచో సంప్రదించ గలరు సెల్: 9441525108

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 60/- మాత్రమే

GST వర్తించును

సెల్: 91827 77590

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# వైభవంగా ‘అక్షింతల’ శోభాయాత్ర



అక్షింతలను తీసుకెళ్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



మోఘా గ్రామంలో అక్షింతలను పంపిణీ చేస్తున్న ట్రస్ట్ బాధ్యులు

కామారెడ్డి/నస్రుల్లాబాద్/మాచారెడ్డి/బాన్సువాడ రూరల్/ ఎల్లారెడ్డి/డోంగ్లీ, జనవరి 6 : కామారెడ్డిలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలంగాణ ప్రాంత కన్వీనర్ ఘనపురం రాజేశ్వర్ రెడ్డి, ముడుపు యాదిరెడ్డి, వీహెచ్‌పీ ప్రాంత సంఘటన మంత్రి ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను శనివారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి దంపతులకు అందజేశారు. అనంతరం అక్షింతలకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ బస్తీ పరిధిలోని కోదూరి హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించి దళితవాడలో ఇంటింటికీ వెళ్లి అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ, విభాగ్ సంఘటన కార్యదర్శి, అధ్యక్షుడు గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి బొల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండా, సంగం గ్రామాల్లో అయోధ్య రామాలయ పూజిత అక్షింతల ఊరేగింపు నిర్వహించి స్థానిక హనుమాన్ మందిరం వద్ద పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విఠల్, సర్పంచ్ బద్యా, లక్ష్మి, భక్తులు కిషన్, రవి, సాయిలు, శ్రీచంద్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డితోపాటు గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలో అయోధ్య పూజిత అక్షింతలను పంపిణీ చేశారు. ఎక్స్‌రోడ్‌లోని శ్రీవీరహనుమాన్ మందిరంలో ప్రత్యే పూజలు నిర్వహించి ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిట్ల కృష్ణ, హన్మాండ్లు, దేవరాజుగౌడ్, నర్సింహులు, స్వామిగౌడ్, మురళి, రఘు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ మండలంలోని చిన్నరాంపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామపెద్దలు మోహన్‌రెడ్డి, పర్వగొండ, అంజయ్య, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి బల్దియా పరిధిలోని దేవునిపల్లిలో అక్షింతల శోభాయాత్రకు మహిళలు హారతులు పట్టారు. తిమ్మారెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిలోని శ్రీరామ మందిరం నుంచి అక్షింతలను ర్యాలీగా గ్రామానికి తీసుకెళ్లారు.

డోంగ్లీ మండలంలోని మోఘా గ్రామంలో అయోధ్య పూజిత అక్షింతలను స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రధాన వీధుల్లో భజనలు చేస్తూ ఊరేగించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలను పంచిపెట్టారు. కార్యక్రమంలో పరమేశ్ పటేల్, శ్రీనివాస్ పాటిల్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబయటి పిల్లల గుర్తింపు సర్వే

నిజాంసాగర్, జనవరి 6: మహ్మద్‌నగర్ మండలంలోని బుర్గుల్ గ్రామంలో శనివారం బడిబయటి, ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వేను నిర్వహించారు. ఇందులో భాగంగా మహ్మద్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల ముగ్గురు పిల్లలను గుర్తించారు. అనంతరం బుర్గుల్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బడి బయటి పిల్లల కోసం సర్వే చేపట్టారు. హెచ్‌ఎం వెంకటరమణ, సీఆర్పీ శంకర్‌గౌడ్, ఐఈఆర్టీ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## డోంగ్లీలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర సభ



సభలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార

డోంగ్లీ, జనవరి 6: మండల కేంద్రం లో శనివారం వికసిత్ భారత్ సంక ల్ప్ యాత్ర సభను నిర్వహించారు. సభకు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరుణ్‌పాటిల్, యువ మోర్చా నాయకుడు సచిన్, నా యకుడు మల్లికార్జున్ పాటిల్, అధికారులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కండోబా ఆలయం వద్ద బోరు డ్రిల్లింగ్

నిజాంసాగర్, జనవరి 6: జుక్కల్ మండలంలోని పెద్ద ఎడ్గి గ్రామంలో ఉన్న కండోబా ఆలయ ఆవరణలో శనివారం కొత్తగా బోరు బావిని తవ్వించారు. హట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో ఈ పనులను చేపట్టారు. బోరులో నీరు పుష్కలంగా లభ్యమైనట్లు సమాజ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో హట్కర్ సమాజ్ జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీలూపటేల్, హట్కార్ సమాజ్ సభ్యులు విజయ్‌పటేల్, గంగునాయక్, చంద్రకాంత్‌నాయక్, సర్పంచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రజాపాలన

- పర్యవేక్షించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



సుల్తాన్‌నగర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాల కోసం ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారం ముగిసింది. నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్‌పూర్, మహ్మద్‌నగర్ మండలంలోని తెల్గాపూర్, బూర్గుల్ గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాలు కొనసాగాయి. తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో నాగేశ్వర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తాన్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మల్లికార్జున్, నాయకులు ఆకాశ్, సాయిలు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పలు వార్డులతో పాటు మండలంలోని దాల్‌మల్కాపల్లి, సబ్దల్‌పూర్, కొక్కొండ గ్రామాల్లో ఆరు గ్యారంటీల దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఎల్లారెడ్డి ఎంపీపీ మాధవి, ఎంపీవో ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంపు తండా, జక్కల్‌దాని తండా, చిన్నరాంపూర్, రాంపూర్‌తండా, గ్రామాల్లో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. నోడల్ అధికారులు తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో సత్యనారాణ, సర్పంచులు నాన్కుబాయి, లలిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. బాన్సువాడలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏనుగు రవీందర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు. నస్రుల్లాబాద్ మండలం లింగంపల్లి తండా, బస్వాయిపల్లి, బీర్కూర్ మండలం రైతు నగర్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దార్లు రాజు, జనార్దన్, ఎంపీడీవోలు సుబ్రహ్మణ్యం, భాను ప్రకాశ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. రాజంపేట్‌లోని తహసీల్ కార్యాలయాన్ని ఆర్టీవో శ్రీనివాస్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తులను పకడ్బందీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. రెవెన్యూకు సంబంధించిన విషయాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ సాయిబాబా, తహసీల్దార్ అనిల్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ సంతోషి, ఎంపీవో రఘురాం, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు. బీబీపేట్, కామారెడ్డి రూరల్, దోమకొండలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ముగిసింది. చాలా చోట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ పస్తం యాదమ్మ పరశురాం, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం

**మాజీ మంత్రి షబ్బీర్ అలీ**



బీబీపేటలో మాట్లాడుతున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ

బీబీపేట్/కామారెడ్డి, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ముగింపు కార్యక్రమాన్ని బీబీపేటలోని రైతు వేదికలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి షబ్బీర్‌అలీ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని పక్కాగా అమలు చేస్తామన్నారు. అధికారులు, నాయకులు లంచం తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కామారెడ్డి పట్టణంలోని బతుకమ్మ కుంట, ఇందిరానగర్ కాలనీ, బర్కత్‌పుర వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మాజీ మంత్రి షబ్బీర్ అలీ పరిశీలించారు.